# సీఎం సభా ఏర్పాట్లును పరిశీలించిన మంత్రి పయ్యావుల






**విజయవాడ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చ్ 29 :** విజయవాడలో ఈనెల 30వ తేదీన ఆదివారం సాయంత్రం జరుగుతున్న జీరో పావర్టీ- పి4, మార్గదర్శి-బంగారు కుటుంబం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సభ ఏర్పాట్లను శనివారం అధికారులతో కలిసి రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు & శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పరిశీలించారు.


# పెన్ పవర్

## వై.ఎస్.ఆర్. కడప
## అన్నమయ్య జిల్లా


### ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన

# మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్ భాష





**కర్నూలు, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 29 :** రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి.భరత్, కలెక్టర్ పి.రంజిత్ భాష, జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మంత్రి రాష్ట్ర, జిల్లా మరియు, కలెక్టర్ రంజిత్ భాష ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు.. ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా ఉండాలన్నారు. కొత్త సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని మంత్రి , కలెక్టర్,ఆకాంక్షించారు. అలాగే మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ పండుగ అని, సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని, ఈ సందర్భంగా మంత్రి, అలాగే కలెక్టర్ ముస్లిం సోదరుల కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరుల కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని, ముస్లిం సోదర, సోదరమణులందరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని, అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని మంత్రి పేర్కొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 29 :** రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు కార్యక్రమం చేపట్టడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ టౌన్ హాలులో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, నంద్యాల ఎఎస్పీ మంద జావలి అల్ఫోన్స్, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అన్ని జిల్లాల్లో ఇఫ్తార్ విందు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.

ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది ఆధ్యాత్మిక లక్ష్య సాధన కోసం ఇస్లాంలో కొన్ని ప్రాథమిక సూత్రాలు పొందు పరచబడ్డాయని, ప్రతి రోజు ముస్లింలు ఐదు పూటలా నమాజ్ చేస్తారన్నారు. ప్రతి విషయంలోను అల్లా పట్ల విశ్వాసం కలిగి ఉండాలన్నారు. రంజాన్ నెలలో కఠోర పద్ధతిలో ఉపవాస దీక్షలో ఉంటారన్నారు. ముస్లిం మైనారిటీకి చెందిన ప్రతి వ్యక్తి తను సంపాదించిన ఆదాయంలో కొంత భాగం పేదలకు పంపిణీ చేస్తారన్నారు. ఈ ప్రాథమిక సూత్రాలను ప్రతి ముస్లిం సోదరులు పాటిస్తారన్నారు. ఈ నెలలో ప్రతి ఒక్క ముస్లిం దీక్ష పాటించే సమయంలో పవిత్రమైన జీవితాన్ని గడిపేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తారని... రంజాన్ నెలలో నెల రోజులు కట్టిన దీక్ష చేపట్టి ఆధ్యాత్మిక స్థితికి తరువాయి 4లో..

# నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలను ఎప్పటికప్పుడు చేపట్టాలి

### - కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 30 :** నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలను ఎప్పటికప్పుడు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం రూరల్ పరిధిలోని ఆలమూరు గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ మరియు ఆర్డబ్ల్యూఎస్ శాఖల పరిధిలో చేపడుతున్న నీటి నాణ్యత పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో నీటి నాణ్యత ప్రమాణాలు తప్పని సరిగా పాటించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మరియు ఆర్డబ్ల్యూఎస్ శాఖల పరిధిలో అధికారులు ప్రతినిత్యం నీటి పరీక్షలను పర్యవేక్షించాలని ఆదేశించారు. నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలకు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో 14 రకాల టెస్టులను చేపట్టడం జరుగుతుందని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ తెలపగా, ఈ విషయమై రోజు



మానిటర్ చేయాలని, ఇందుకు సంబంధించిన రిపోర్టులను సిద్ధం చేసి తమకు అందజేయాలన్నారు. అన్ని రకాల టెస్టులను చేపట్టాలని సూచించారు. ఈ పరీక్షల విషయమై క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా బయోలాజికల్ కంటెంనెంట్స్, క్లోరిన్ లెవెల్ టెస్ట్ లను ఎలా చేపడుతున్నారు, నీటి నాణ్యత పరీక్షలలో ఇప్పటిదాకా ఏవైనా పాజిటివ్ అని వచ్చిందా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి నాణ్యత ప్రమాణాలు సరిగా లేకపోతే ఏం చేయాలి అనే దానిపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, వైద్య ఆరోగ్యశాఖ డిపిఎం రవిశంకర్, ఆర్బిఎస్కె అధికారి నారాయణస్వామి, తహసిల్దార్ మోహన్ రావు, ఎంపీడీవో దివాకర్, పంచాయతీ సెక్రెటరీ గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.





### ఆడబిడ్డలు చదువుల్లో రాణించినపుడే

# దేశానికి శ్రేయస్కరం

### - ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

**పలమనేరు, పెన్ పవర్ మార్చి 29 :** ఆడబిడ్డలు చదువుల్లో రాణించినపుడే దేశానికి శ్రేయస్కరమని నియోజకవర్గ ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల 39వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆడబిడ్డలు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు, పుట్టిన ఊరుకు మంచిపేరు తీసుకుని రావాలని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పురుషులతో ధీటుగా అన్ని రంగాల్లో తమ ప్రతిభ చూపుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ భవాని,మున్సిపల్ కమీషనర్ రమణా రెడ్డి,ఆర్.జె.డి.నిర్మల్ కుమార్ ప్రియ, ప్రిన్సిపాల్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ఎన్నికైన సోము వీర్రాజును కలిసిన కోలా



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, మార్చి 29 :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి. అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఇటీవల నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికగాబడిన సోము వీర్రాజుతో పాటు ఓబిసి మేర్చ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్.ను ఢిల్లీలో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఇటీవల కాలంలో భారతీయ జనతా పార్టీ తరపున ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా సోము వీర్రాజు ఎన్నిక కావడంతో మర్యాదపూర్వకంగా తెలిపారు.

# కలెక్టర్ చేతుల మీదుగా రంజాన్ కిట్స్ పంపిణీ





**కర్నూలు, పెన్పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 29 :** ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా "ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్" (ఆల్ మేవా) కర్నూలు జిల్లా అధ్యక్షులు షేక్ మొహమ్మద్ రియాజ్ భాష, జనరల్ సెక్రెటరీ ఎ.మౌలి భాష మరియు ఫైనాన్స్ సెక్రటరీ ఎస్.షఫీ అహ్మద్ ఆధ్వర్యంలో వారి సభ్యుల నుండి "రంజాన్ ఈద్ కిట్స్ తయారు చేయుటకు మైనారిటీ ఎంప్లాయిస్ ద్వారా క్లౌడ్ ఫండింగ్ సేకరించిన రూ.2,00,000తో 700 రూపాయలు విలువ చేసే కిరాణా సరుకులు, 300 రూపాయలు నగదు పాలు, ఇతర సామాగ్రి కొనుగోలు కోసం మొత్తం రూ.1000 రూపాయలు విలువ చేసే రంజాన్ ఈద్ కిట్స్ ను తయారు చేయించారు. రంజాన్ పండగ చేసుకోవటానికి స్తోమత లేని ముస్లిం కుటుంబాలు కూడా మన అందరితో సమానంగా రంజాన్‌ను ఆనందంగా, ఉల్లాసంగా జరుపుకొనుటకు, ఈ కిట్స్‌ను All MEWA కర్నూల్ డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, వారి వారి ప్రాంతాల్లో గల బీదవారికి వారి గడపలకు తీసుకుని వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ రంజాన్ ఈద్ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా చేతుల మీదుగా వారి కార్యాలయంలో కొందరికి పంపిణీ చేయడం ద్వారా లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆల్ మేవాలో గల వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన ప్రభుత్వ మైనారిటీ ఉద్యోగస్తులు, ఇలా బీదవారికి సహాయం చేయడాన్ని కొనియాడారు. ఆల్ మేవ సేవలను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ లైన హెచ్.జాకీర్ హుస్సేన్, ఎజాస్ భాష, మక్బూల్ అహ్మద్, గౌస్ మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ వార్షికోత్సవ వేడుకలు



**గూడూరు, పెన్ పవర్, మార్చి 29 :** తెలుగుదేశం పార్టీ 43వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ గత నాలుగు దశాబ్దాలుగా ప్రజాసేవలో అగ్రగామిగా కొనసాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతోందని తెలిపారు. పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త ప్రజల మధ్య విస్తృతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని, పార్టీ భవిష్యత్తు దిశగా తమ కృషిని కొనసాగించాలని సంకల్పబద్ధులయ్యారు.

# ధర్మవరంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**ధర్మవరం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చ్ 29 :** ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పరిటాల శ్రీరామ్‌తో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. పార్టీ వ్యవస్థాపకులైన నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలర్పించి అతర్వాత పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి, పార్టీ నినాదాలు మధ్య ఎన్టీఆర్ మరియు పరిటాల రవీంద్ర చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు తర్వాతి పరిస్థితులను పూర్తిగా విశ్లేషిస్తూ ప్రతి పేదోడికి కూడు, గుడ్డ, గూడు నినాదంతో తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత అతి సామాన్యులకు సైతం రాజకీయ అవకాశం కల్పించి ప్రజా చైతన్యానికి పెద్దపీట వేసిందని కొనియాడుతూ ఇక మున్ముందు నిత్యం ప్రజలతో మమేకమై కార్యకర్తలే పార్టీపరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించండి

### దేశవాళి వరి వంగడాలను సాగుచేయండి

### ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 29 :** జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శనివారం గోస్పాడు మండలం జిల్లె గ్రామంలోని రైతు బాల మద్దిలేటి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి ప్రకృతి వ్యవసాయ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక లాభాలనిచ్చే ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు పండించడం వల్ల అధిక లాభాలు రావడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించిన వారమవుతామన్నారు. దేశవాళి వరి వంగడాలను సాగుచేసే విధానం, ప్రకృతి వ్యవసాయ నిబంధనలు పాటించడం ద్వారా రైతులకు వచ్చే నికర ఆదాయాన్ని బాల మద్దిలేటిని అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి సేంద్రియ పద్ధతులను అవలంబించడం ప్రధాన లక్ష్యం కావాలన్నారు. ఈ విధానంలో ఉపయోగించే జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం వంటి ప్రాకృతిక ఇన్పుట్లు నేల సారవంతతను పెంచి, పంట దిగుబడిని మెరుగుపరచడంలో సహాయపడతాయన్నారు. దేశవాళి వరి వంగడాలను పెంచడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రజలకు అందించవచ్చని తెలపారు. మాపిల్లై సాంబా, శివన్ సాంబా, పుంగర్,నల్ల బియ్యం, కుజుపటలియా, నవర బియ్యం, చిట్టి ముత్యాలు, మైసూర్ మల్లిగై, గోదావరి ఇసుకలు, రత్నచోడి, రక్తశాలి వంటి దేశవాళి వరి వంగడాలను సాగుచేస్తున్న విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే డ్రోన్ ఆపరేషన్ పై డ్రోన్ పైలట్ గా శిక్షణ పొందిన సునీత ప్రకృతి వ్యవసాయంలో కీలకమైన జీవామృతం పిచికారిని డ్రోన్ ద్వారా కలెక్టర్ సమక్షంలో ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. డ్రోన్ వినియోగం ద్వారా, వ్యవసాయ కార్మిక లోటును అధిగమించి, సమయాన్ని ఆదా చేసుకోవడంతో పాటు, సమర్థవంతంగా పెస్టిసైడ్, జీవామృతాన్ని పంటలపై పిచికారీ చేయవచ్చన్ని అలాగే ఈ వినూత్న ప్రయోగం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృత స్థాయిలో అమలు చేయడానికి అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. బాల మద్దిలేటి ఇన్పుట్ షాపును కూడా సందర్శించి, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించి, రైతులకు అధిక ఆదాయాన్ని అందించేందుకు అవసరమైన మార్గదర్శకాలు సమగ్రంగా రూపొందించుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృత స్థాయిలో ప్రోత్సహించేందుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు, శాస్త్రీయ పరిశోధనలు, మార్కెట్ లింకేజెస్ అవసరమని వ్యవసాయ అధికారులు కలెక్టర్ వివరించారు. దేశవాళి వరి వంగడాల పెంపకం ద్వారా భవిష్యత్తులో వ్యవసాయంలో స్వావలంబన సాధించవచ్చని రైతులు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఆళ్లగడ్డ డివిజన్ ఎడిఎ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, మండల వ్యవసాయ అధికారి, గ్రామ సర్పంచు, ఇతర వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు : కలెక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చ్ 29 :** అనంతపురం నగరం ఉదయం 10 గంటలకు అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు - 2025 కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొననున్నారు.

## కాపుపల్లి రవీంద్రారెడ్డికి వరించిన డాక్టరేట్



**పలమనేరు, పెన్ పవర్, మార్చి 29 :** పలమనేరు రూరల్ మండలంలోని శ్రీవారి సేవకులు కాపుపల్లి రవీంద్రా రెడ్డికి డాక్టరేట్ వరించింది.పలమనేరు కేంద్రంగా కొంతమంది భక్తులతో కలిసి ఆయన గత కొన్ని సంవత్సరాలుగా తిరుమల తిరుపతి నిత్యాన్నదాన కేంద్రానికి ఉచితంగా కూరగాయలు అందిస్తున్న విషయం తెలిసిందే.కాగా ఆయన చేసిన సేవలను గుర్తించిన తమిళనాడు రాష్ట్రం వసూరుకు చెందిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శనివారం ఆయనకు ఈ డాక్టరేట్ ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కూరగాయల డోనర్స్, సర్వీస్ సభ్యులు రవీంద్రారెడ్డి మిత్రబృందం కిషోర్ స్వామి,ఈశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి,బాబు,జై సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల హక్కుల కోసం తిరుపతిలో భారీ బహిరంగ సభ




**గూడూరు, పెన్ పవర్, మార్చి 29 :** బీసీ కులాల గణన నిర్వహించి, 52% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఏప్రిల్ 25న తిరుపతి ఇందిరా గార్డెన్స్‌లో బీసీ కులాల బహిరంగ సభను విజయవంతం చేయాలని గూడూరు బీఎస్పీ సీనియర్ నాయకుడు నాసిన భాస్కర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కలత్తూరు నాగరాజు గౌడ్, గూడూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.ఎల్.టి. ప్రసాద్ మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ కులాలకు రాజకీయ, సామాజిక, ఆర్థికంగా న్యాయం జరిగేలా అన్ని వర్గాలు కలిసికట్టుగా పోరాడాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ సభలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ నాయకులు, సంఘాల ప్రతినిధులు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## దేశ సంస్కృతి పరిచయం చేస్తూ హజరత్ దేశ యాత్ర



**గూడూరు, పెన్ పవర్, మార్చి 29 :** గూడూరులో దేశయాత్రికుడు హజరత్‌కు భారతీయ జనతా యువమోర్చా నాయకులు ఘన స్వాగతం పలికారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రజలకు తెలియజేయడమే తన యాత్ర లక్ష్యమని హజరత్ తెలిపారు. బీజేవైఎం రాష్ట్ర ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ, హజరత్‌ను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రంజాన్‌తోఫాను పంపిణీ చేసిన అనంత






**అనంతపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 29 :** రంజాన్ పర్వదినంను పురస్కరించుకుని శనివారం బాబా నగర్‌లో 16వ డివిజన్ కన్వీనర్ సీ. సుకేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ...సేవా తత్వానికి ప్రతీక అయిన రంజాన్ పర్వదినంను పురస్కరించుకుని పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని సుకేశ్ ను కొనియాడారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం సలీమ్,డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, వైయస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్,అధికార ప్రతినిధి కృష్ణవేణి, ఎం.ఎం. భాష పూల్ జిలాన్ పీరా జిలాన్ భాష కె.ఎం.భాష శామీర్ మున్నా పల్లవి జ్యోతి రసూల్ ఇస్మాయిల్ పలువురు కార్పొరేటర్లు, వైయస్సార్ సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు

### కలెక్టర్ రాజకుమారి గణియ



**నంద్యాల, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 29 :** జిల్లాలో విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉగాది ఉత్సవ వేడుకలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ శ్రీ విష్ణు చరణ్, డిఆర్ ఓ రాము నాయక్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తెలుగువారి ప్రతిష్టాత్మక పండుగ అయిన విశ్వావసు నామ ఉగాది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పండుగ రోజు పంచాంగ శ్రవణము, కవి సమ్మేళనము, పురస్కారాల ప్రధానము, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తెలుగుదనం ఉట్టిపడేలా ఆడిటోరియంను తీర్చిదిద్దడంతోపాటు, మామిడి తోరణాలు అరటి బోదెలు, రంగవల్లులు తదితర అలంకారాలను చేపట్టాలన్నారు. పంచాంగ శ్రవణానికి సంబంధించి మంచి కంఠ స్వరం గల పురోహితులను గుర్తించడంతోపాటు పూజకు అవసరమైన వస్తు సామాగ్రిని సమకూర్చుకోవాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మోహన్ ను ఆదేశించారు. తెలుగుదనం ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓ జనార్ధన్ రెడ్డిని ఆదేశించారు. కవి సమ్మేళనం, అష్టావధానం ఆకట్టుకునేలా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు, క్రీడలు, వైద్య, విద్య ఇతర సాంస్కృతిక రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన పురస్కార గ్రహీతలను గుర్తించి తీసుకురావాలని యువజన సంక్షేమ అధికారి, డీఈఓ లను కలెక్టర్ ఆదేశించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి, తదితర అల్పాహార ఏర్పాట్లను చేయాలని డిఎస్ఓ ను సూచించారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులతో పాటు త్రాగునీటి సదుపాయం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డిని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం ఎవరు మిస్ కాకుండా ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులను ఆహ్వానించాలని నంద్యాల రూరల్, అర్బన్ తాసిల్దార్లను ఆదేశించారు.

## జామియా మస్జిద్ యూత్ అసోసియేషన్ రమజాన్ కిట్ల పంపిణీ



**గూడూరు, పెన్ పవర్, మార్చి 29 :** పట్టణంలోని జామియా మస్జిద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని 200 నిరుపేద కుటుంబాలకు రమజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యుడు దుబాయ్ రఫీ మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా అసోసియేషన్ ద్వారా నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. రంజాన్ సందర్భంగా 16 రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను పంపిణీ చేయడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. అంతేకాకుండా, కరోనా సంక్షోభ సమయంలో కూడా సంస్థ నిరంతరాయంగా సేవలు అందించిందని గుర్తుచేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రషీద్, యాసర్, నాసిర్, నయీం, మొబీన్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఓ యువత మేలుకో...

### - తల్లిదండ్రులకు సంతోషానికి కారణమవ్వాలి
### - సీఐ రాజ, యస్ఐ మోహన్ కుమార్ గౌడ్





**అన్నమయ్య పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 29 :** రాజంపేట టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. రాజ, మరియు పుల్లంపేట మండలం సబ్ ఇస్పెక్టర్ మోహన్ కుమార్ గౌడ్ లు నేడు శనివారం కర్నూల్ డిఐజి, కోయ ప్రవీణ్ మరియు అన్నమయ్య జిల్లా, ఏస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలు మేరకు రాజంపేట మరియు పుల్లంపేట లో మైనర్లు టూవీలర్ నడుపుట చట్ట విరుద్ధమని, డ్రైవింగ్ లైసెన్స్ వచ్చిన తరువాత తల్లి తండ్రులు తమ పిల్లలకి వాహనాలు ఇవ్వాలని, లేనిచో, తల్లిదండ్రుల పైన కేసు పెడతామని, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ మరియు హెల్మెట్ తప్పని సరిగా టు వీలర్ నడుపు వారికి ఉండాలని, అలాగే ట్రాఫిక్ నియమాలు పాటించి, రోడ్ మ్యాప్ చిహ్నాలు గురించి డ్రైవర్లు తప్పనిసరిగా అవగాహన కల్గివుండాలని అలాగే మద్యం తాగి మరియు అతి వేగంగా వాహనాలు నడపరాదని ఆటో డ్రైవర్ లకు, వాహనచోదకులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ యస్ఐ లక్ష్మి ప్రసాద్ రెడ్డి మరియు పోలీసులు పాల్గొన్నారు.

## తొట్టంబేడు మండలంలో ఘనంగా
## తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**శ్రీకాళహస్తి - పెన్ పవర్, మార్చి 29 :** శ్రీ కాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు పంచాయతీలో సీనియర్ తెలుగుదేశం నాయకులు భీమాల భాస్కర్, చిల్లకూరు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరథాచారి హాజరై వారు మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు తొమ్మిది నెలల కాల వ్యవధిలో పార్టీని స్థాపించి సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ముందుకు వచ్చి అధికారంలోకి వచ్చి రెండు రూపాయలకే కిలో బియ్యం, సగం ధరకే చేనేత వస్త్రాలు, ప్రతి పేదవారికి కూడు, గుడు కల్పించారు. శ్రీ కాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండల రైతులకు తెలుగుగంగ కాలువను నిర్మించి నీరు అందించడంతో రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. అనంతరం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో చిత్రపటానికి టెంకాయలు కొట్టి పాలాభిషేకం చేసి గ్రామస్తులకు పండ్లు, స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో నెమల్లూరు బుజ్జి, నాయి బ్రాహ్మణ తిరుపతి జిల్లా కన్వీనర్ కోటా చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ఎం.ముని, భూపాల్, సుబ్బయ్య, రవితేజ, చందు, వెంకటాచలపతి, బాలాజీ, వంశీ, గోపి, వెంకటయ్య, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు రంజాన్ తోఫా అందించిన ఎమ్మెల్యే డా.పాశిం



**గూడూరు, పెన్ పవర్, మార్చి 29 :** రంజాన్ మాసం సందర్భంగా బాలాజీ నగర్ ప్రాంతంలో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ సేవలో అందరూ ముందుండాలని, ప్రత్యేకంగా పండుగల సమయంలో పేదలకు సహాయం చేయడం మనందరి బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, సేవా సంస్థ ప్రతినిధులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బకాయిల వసూళ్లను వేగవంతం చేయండి



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మార్చి 29 :** విద్యుత్ బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని నాయుడుపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 30,31న ఉగాది మరియు రంజాన్ సెలవు రోజులైనప్పటికి కరెంటు బిల్లులు వసూళ్ల కేంద్రాలు పనిచేస్తాయని అయన అన్నారు. వినియోగదారులకు, సంస్థ అధికారులకు మరియు సిబ్బందికి ముందస్తుగా ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 30, 31వ తేదీలలో ఉగాది, రంజాన్ సెలవు దినాలు అయినప్పటికీ విద్యుత్ బిల్లులు చెల్లింపు కేంద్రాలు నాయుడుపేట సబ్ డివిజన్,సూళ్లూరుపేట సబ్ డివిజన్, వెంకటగిరి సబ్ డివిజన్ అన్ని విద్యుత్ చెల్లింపు కేంద్రాలు యధావిధిగా పనిచేస్తాయని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని నాయుడుపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు తెలియజేశారు.

## అన్నమేడులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మార్చి 29 :** నాయుడుపేట మండలం తోపాటు పట్టణంలోని అనేక ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట మండలం లోని అన్నమేడు లో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, సిద్ధవరం రవివర్మ, పిగిలాం చెంగయ్య,బుజ్జిరెడ్డి, కోవూరు సుబ్రహ్మణ్యం,సిద్ధవరం సుబ్బయ్య,టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.అనంతరం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మ గౌరవానికి ప్రతీక తెలుగుదేశం పార్టీ

### - తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు





**శ్రీ కాళహస్తి-పెన్ పవర్, మార్చి 29 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో కులమతాలకు అతీతంగా, వర్ణ వివక్ష లేని, సమసమాజ స్థాపన లక్ష్యంగా చేసుకొని గత నాలుగు దశాబ్దాలుగా ప్రజలచేత మన్ననలు పొందుతున్న తెలుగుదేశం పార్టీ తెలుగుజాతి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక పూసల వీధి కూడలిలో ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పూజలు చేసి, ఆయనకు నివాళులు అర్పించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దశరథాచారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆస్తుల కోసం పుట్టిన పార్టీ కాదని, ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ అని కొనియాడారు. పాలించటం కోసం తెలుగుదేశం పార్టీ పుట్టలేదని, పేదల కన్నీళ్ళు తుడవటానికి పుట్టిందని మిన్నల్ రవి గుర్తు చేశారు. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఢిల్లీ నాయకులను వణికించిన ఒక వీరుడి చెమట, నెత్తుటితో పుట్టినదే తెలుగుదేశం పార్టీ అని మునిరాజా నాయుడు పేర్కొన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకం,రాజకీయ చైతన్యానికి సంకేతం తెలుగుదేశం పార్టీ అని, ప్రతి అడుగూ ప్రజల కోసం మరియు ప్రగతి కోసమనే ఏకైక లక్ష్యంతో వెళు_న్న తెలుగుదేశం పార్టీ 43 వసంతాల ప్రస్థానం ఇదే అని నెమళ్ళూరు బుజ్జి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు నాయకుడు రావిళ్ళ మునిరాజా నాయుడు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ వైస్ ఛైర్మన్ షేక్ ఖాదర్ బాషా, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్, కృష్ణమూర్తి, శివ, ప్రభాకర్, కోటాచారి, మైనారిటీ విభాగం నాయకుడు నూర్ మొహమ్మద్,రియాజ్,రఫీ,యస్టీ సెల్ నాయకులు రమణ, గంగమ్మ, భవానీ, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్




**(3వ పేజీ తరువాయి)** చేరుకుంటారని తెలియజేశారు. ఈ రంజాన్ నెల ఎంతో పవిత్రమైనదని అనుకున్న లక్ష్యాన్ని చేదించిన సందర్భంగా చేసుకునే సంబరం లాంటిదని ఆధ్యాత్మికతయే అంతిమ లక్ష్యంగా మనిషి తన జీవనాన్ని కొనసాగించాలి అని తెలియజేశారు. లక్ష్యసాధన అనేది ఓ నిరంతర ప్రక్రియ దీనికి హద్దులు ఏమీ లేవు ప్రాణం ఉన్నంతవరకు సాధ్యమైనంతవరకు ప్రతి ఒక్క ముస్లిం సోదరులు అల్లాహ్ కోసం జీవిస్తూ శాంతియుత జీవనం గడుపుతారని తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు అంటే ఐకమత్యంగా, సామరస్యంగా జరుపుకోవాలన్నారు. జిల్లాలో మైనారిటీ జనాభా ఎక్కువగా ఉన్నందున అందరూ కలిసికట్టుగా రంజాన్ పండుగను జరుపుకోవాలనారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో అందరూ పాల్గొనాలన్నారు. రంజాన్ మాసంలో పేద ప్రజలకు ఎక్కువ శాతం దానధర్మాలు చేస్తుంటారన్నారు. అటువంటి వారందరికీ మనం తప్పనిసరిగా చేయూతనివ్వాల్సి ఉంటుందని తెలుపుతూ జిల్లా ప్రజానీకానికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, శ్రీనివాసరెడ్డి రెడ్డప్ప గారి ఉగాది రంజాన్ శుభాకాంక్షలు



**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 29 :** మన సంస్కృతి,సంప్రదాయాలను గుర్తు చేస్తూ వచ్చిన ఈ ఉగాది పండుగ అందరి జీవితాల్లో ఆనందం ఐశ్వర్యం తీసుకోరావలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ కడప జిల్లా మరియు కడప నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు గత 30 రోజుల కఠోర దీక్ష చేసి ,రంజాన్ పండుగ సందర్భంగా ఆ అల్లాహ్ దీవెనలు ఎల్లపుడూ ప్రజలపై ఉండాలని, సుఖ సంతషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరు కుంటూ...ముస్లిం సోదరి సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

## 3 రాష్ట్రాల మీదుగా.. ఏపీలో కొత్తగా మరో గ్రీన్‌ఫీల్డ్ హైవే..



**అమరావతి, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 29 :** ఏపీలో జాతీయ రహదారుల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అలాగే ఏళ్ల తరబడి స్తబ్దుగా ఉన్న ప్రాజెక్టుల్లో కూడా కదలిక వస్తోంది. ఈ క్రమం లోనే ఏపీలో మరో గ్రీన్‌ఫీల్ హైవే నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా కుప్పం నుంచి తమిళనాడులోని హొసూరు మీదుగా కర్ణాటక రాజధాని బెంగళూరుకు నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించనున్నారు. ఈ మేరకు ప్రతిపాదనలు పంపారు. మూడు రాష్ట్రాల్లోని ముఖ్యమైన ఈ మూడు ప్రాంతాల మధ్య అనుసంధానం పెంచేలా, ప్రయాణ సమయం తగ్గించేలా కుప్పం - హొసూరు- బెంగళూరు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీకి టెండర్లను ఆహ్వానిస్తున్నారు. డీపీఆర్ తయారీలో కన్సల్టెన్సీ సేవలు అందించేందుకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా టెండర్లను ఆహ్వానిస్తోంది. మార్చి 28 నుంచి బిడ్లు దాఖలు చేసేందుకు అవకాశం ఇచ్చారు. జూన్ రెండో తేదీతో బిడ్లు దాఖలు గడువు ముగియనుంది. జూన్ మూడో తేదీన ఉదయం 11 గంటలకు బిడ్లు తెరుస్తారు. మరోవైపు ఏపీ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారులను శరవేగంగా పూర్తి చేయాలని భావిస్తోంది. ఇందుకోసం అవసరమైతే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు. ఈ టాస్క్‌ఫోర్స్ ద్వారా వివిధ శాఖల మధ్య సమన్వయం సాధించి జాతీయ రహదారుల పనులు పూర్తి చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. అలాగే వచ్చే రెండున్నరేళ్లలో రాష్ట్రంలో 3,300 కి.మీ మేరకు జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ హైవే ప్రాజెక్టు పనులకు సంబంధించి రూ.76 వేల కోట్ల పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని భావిస్తున్న చంద్రబాబు నాయుడు.. మూడు నెలలకు ఓసారి రోడ్ల నిర్మాణంపై సమీక్ష జరపాలని గతంలో నిర్ణయించారు. కొత్త ప్రాజెక్టులకు అనుమతులు సంపాదించడంతో పాటుగా నిర్మాణంలో ఉన్న పనులను గడువులోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే కుప్పం నియోజకవర్గానికి సంబంధించిన ఈ కుప్పం హొసూరు బెంగళూరు ప్రాజెక్టులో కదలిక వచ్చింది. డీపీఆర్ తయారీలో కన్సల్టెన్సీ సేవలు అందించేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

## స్వర్గీయ ఎన్టీఆర్‌ను ఒకసారి అటు చూడు.. తెలుగుదేశం రాజసం చూడు.. తెలుగోడి పౌరుషం చూడు..






**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 29 :** స్వర్గీయ నందమూరి తారక రామా రావు గారు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని ప్రారంభించారు.

**చరిత్ర :** అప్పటివరకు రాష్ట్రాన్ని ఏకపక్షముగా పాలిస్తున్న కాంగ్రెసు పార్టీకి ప్రత్యమ్నాయముగా ఒక ప్రాంతీయ పార్టీ ఉండాలనే ఆశయముతో స్థాపించారు. తెలుగువారి "ఆత్మగౌరవ" నినాదంతో, పార్టీ పెట్టిన 9 నెలలలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి తెలుగుదేశం పార్టీ అందరినీ ఆశ్చర్యపరచింది. నందమూరి తారక రామారావు తన చైతన్య రథంపై సుడిగాలి పర్యటన జరిపి ఎన్నికల ప్రచారం కొనసాగించారు. 1994లో తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారం లోకి వచ్చింది. రామారావు మూడవ సారి ఆంధ్రపదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసారు. కేంద్రంలో టీడీపీ కీలక పాత్ర పోషించింది. 1980ల చివర్లో ఎన్టీఆర్.. కాంగ్రెస్సే తర పార్టీల కూటమి అయిన నేషనల్ ఫ్రంట్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించారు. ఆ తర్వాత చంద్రబాబు నాయుడు.. బీజేపీ, కాంగ్రెస్సేతర పార్టీల కూటమి అయిన యునైటెడ్ ఫ్రంట్‌కు కన్వీనర్‌గా వ్యవహరించారు. ఆ తర్వాత అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి టీడీపీ మద్దతునిచ్చింది.

## జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాల పెండింగ్ పూర్తిపై ప్రత్యేక దృష్టి

### - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 29 :** జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాల పెండింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జి.ఎస్.డబ్ల్యు.ఎస్, హెల్త్, తదితర అంశాలపై డిపిఓ, ఆర్డీఓలు, డిఎల్డిఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్‌లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి.ఎస్.డబ్ల్యు.ఎస్ పరిధిలో సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ తక్కువగా నమోదు కావడానికి వీలు లేదన్నారు. గుంతకల్లు మండలంలో బయోమెట్రిక్ అటెండెన్స్ తక్కువగా నమోదు కావడంతో ఈ విషయమై రోజు మానిటర్ చేయాలని ఆర్డీని ఆదేశించారు. చిల్డ్రన్ విత్‌ఔట్ ఆధార్ సర్వే, పి4 క్యూఆర్ కోడ్ ప్రాసెస్, ఎంప్లాయిస్ మిస్సింగ్ ఇన్ హౌస్ హోల్డ్, జియో కోఆర్డినేట్స్ పెండింగ్, డెత్ మార్క్ సిటిజన్స్, పీపుల్ వర్కింగ్ ఫ్రమ్ హోం సర్వే, సిటిజెన్స్ ఈకేవైసీ, ఏపీ సేవా సర్వీసెస్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ దరఖాస్తుల పెండింగ్, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పెండింగ్‌ను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పీఎం విశ్వకర్మ పథకం కింద దరఖాస్తులను స్టేజ్1 లో సచివాలయాల్లో అప్రూవల్ మరియు రిజెక్ట్‌కు సంబంధించిన పెండింగ్ పూర్తి చేయాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ నాగరాజు నాయుడు, డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, ఆర్బిఎస్కె అధికారి నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కోసం పని చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ

### కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి



కడప, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 29 : కార్యకర్తల కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని, కార్యకర్తల సంక్షేమం కోసం చేసిన సభ్యత్వ నమోదులో కడప నియోజకవర్గంలో అత్యధికంగా 85వేల మంది కార్యకర్తలు సభ్యత్వం తీసుకున్నారు. ఈ 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా కడప నియోజకవర్గంలో తమ స్వంత నిధులతో అత్యధిక సభ్యత్వాలు చేపించిన డివిజన్ ఇంచార్జిలు చిట్టా శివారెడ్డి, రెడ్డి హుస్సేన్, చంద్ర ఓబుళరెడ్డి, లోమడ మోహన్ రెడ్డి, ఖాజా పీర్, ప్రముఖసేవాకర్త లయన్ మన్సూర్ ఖాన్ , అశోక్ రెడ్డి లను అలాగే టీడీపీ పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న టీడీపీ కార్యానిర్వహణ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి,అశోక్ రెడ్డి,కర్నాటి అమర్నాథ్ రెడ్డి ఘనంగా సన్మానించారు

## ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 29 :** విశ్వావసునామ తెలుగు సంవత్సరాది ఉగాది, అలాగే పవిత్ర రంజాన్ పండుగలను భక్తి శ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని, ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలు, ఆరోగ్య సౌభాగ్యాలను నింపాలని కోరుకుంటూ.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శనివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ ఉగాది మరియు రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు ఉన్న ప్రత్యేకతను పేర్కొంటూ, ఆరు రుచుల కలయికగా రూపొందించే ఉగాది పచ్చడి మన జీవన తత్వాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. వైద్యపరంగా కూడా ఈ పచ్చడి వేసవి వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుందన్నారు. ఈ విశ్వావసునామ సంవత్సరంలో ప్రకృతి అనుకూలంగా మారి, జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, జిల్లాలో అభివృద్ధి వేగంగా సాగాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక దృక్పథంలో జీవితం సుఖదుఃఖాల మిశ్రమమని, ఉగాది పండుగ మనకు ఈ జీవిత సత్యాన్ని గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. పంచాంగ శ్రవణం ద్వారా భవిష్యత్ పరిస్థితులను అంచనా వేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ పంచాంగ శ్రవణం చేయాలని సూచించారు.

**రంజాన్ శుభాకాంక్షలు: జిల్లా కలెక్టర్**

పవిత్రత, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల మేళవింపే రంజాన్ పర్వదినమని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసం త్యాగం, సహనశీలత, మానవతా విలువలను ప్రతిబింబిస్తుందని, ముస్లిం సోదరులు దీన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజల జీవితాల్లో ప్రతి రోజూ పర్వదినంలా మారిందని, ప్రతి ఇంటా సంతోషాల సౌరభం వ్యాపించిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరూ శాంతి, సౌభ్రాతృత్వంతో జీవించాలని, ప్రేమ, సహనంతో, ఆనందంగా ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా భగవంతుని దీవెనలు, అల్లాహ్ ఆశీస్సులు అందరిపైనా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## వైసిపి నాయకుల నుంచి ప్రాణహాని ఉంది

### వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అనుమానితుడు యాదాటి సునీల్ యాదవ్ సంచలన

**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 29 :** వైసిపి నాయకుల నుంచి ప్రాణహాని ఉంది. హత్య సినిమాపై పోలీస్ ఆశ్రయించడంలో తప్పేంటి. నా దగ్గర కోట్లు డబ్బులు ఉంటే అద్దె ఇంట్లో ఉండాల్సిన అవసరం నాకు ఏముంది. హత్య సినిమాలో నలుగురు నే చూపించారు. మరో నలుగురైన ఉదయ్ కుమార్ రెడ్డి, వైయస్ భాస్కర్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి లను ఎందుకు చూపించలేదు. సినిమా తీపించింది ఎవరో త్వరలో తెలుస్తుంది. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధారాలు లేకుండా మాట్లాడడం కరెక్ట్ కాదు. నా లాయర్ సిద్ధార్థ లూథ్రా అని అసత్య ప్రచారం చేస్తున్నారు. మొదటి నుంచి నా తరపు లాయర్ రవికుమార్ రెడ్డి. నాపై చంద్రబాబు నాయుడు చెప్పినట్లు చేస్తున్నాడని అంటున్న వైసీపీ ఆరోపణలు అవాస్తవం. శివ ప్రసాద్ రెడ్డి ఆధారాలతో నిరూపిస్తావా. మీ భూ కబ్జాల కోసం హైదరాబాదులో ఒక ఫైవ్ స్టార్ హోటల్లో ఎవరి కాళు పట్టుకున్నావో ఆధారాలతో సహా నిరూపిస్తా. కోట్ల డబ్బులు మీరు తీసుకొని నాకు ఒక సొంత ఇల్లు కట్టించండి చాలు.

జిల్లా ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర

## ఉగాది శుభాకాంక్షలు

### - జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్



**నంద్యాల, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 29 :** ఈ ఏడాది అంతా జిల్లా ప్రజలు సుఖఃసంతోషాలతో, ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఇన్చార్జి మరియు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా లు శనివారం ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు ఉగాది పండుగ పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయాధారిత జీవనం సాగించే తెలుగు రాష్ట్రాలలో ఉగాది పండుగకు ప్రత్యేకత ఉందని.. షడ్రుచుల కలయికతో పులుపు, తీపి, వగరు, చేదు, ఉప్పు, కారం అనే ఆరు రుచుల కలయికగా ఉగాది పచ్చడిని రూపొందిస్తారని, వైద్యపరంగా ఈ ఉగాది పచ్చడి వేసవి వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుందన్నారు. ఆధ్మాత్మికంగా చూస్తే జీవితం సుఖదుఃఖాల మిశ్రమం అని చెప్పడమే ఉద్దేశ్యంగా ఉగాది జోస్యం చెబుతుందన్నారు. జీవితం శుభాశుభాల మిశ్రమం అని గ్రహిస్తూనే... రాబోయే రోజులకి సిద్ధపడాలనే సూచనని అందించేదే మన సంప్రదాయ పంచాంగం అన్నారు. అందుకనే సంవత్సరపు మొదటిరోజైన ఉగాది నాడు పంచాంగ శ్రవణం తప్పక ఆలకించాలని పెద్దలు చెబుతారని గుర్తు చేశారు. సంప్రదాయబద్ధంగా ఇంటిల్లిపాదీ బంధుమిత్రులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలన్నారు. ఈ " శ్రీ విశ్వావసు" నామ సంవత్సరంలో.. ప్రకృతి అన్నివిధాలా కరుణించి.. జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి.. సిరుల పంటలు పండాలన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని ఈ సందర్భంగా వారు అభిలాషించారు.

## జువ్వలపాలెంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మార్చి 29 :** నాయుడుపేట మండలం తోపాటు పట్టణంలోని అనేక ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని జువ్వలపాలెంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,బిరదవాడ నారాయణ,మల్లాం రవికుమార్,టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసిన వాళ్ళు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

## హలీం ఫ్రూట్స్ డ్రై ఫ్రూట్స్ పంపిణీ



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి. మార్చి 29 :** శ్రీకాళహస్తి పట్టణంలోని మోహమ్మదీయ మసీదులో తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాలగురవం బాబు శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా మోదర్ రెడ్డి సూచనల మేరకు శనివారంఎంతో భకతిశ్రద్ధలతో రమజాన్ మాస ఉపవాసాలు పాటిస్తున్న ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపి వారికి తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ షేక్ కరీముల్లా (ఉపవాస విరమణ) ఇఫ్తియార్ సమయంలో హలీం ఫ్రూట్స్ డ్రై ఫ్రూట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కే.కే.సి. నియోజకవర్గ ప్రెసిడెంట్ షేక్ అన్సర్, శ్రీకాళహస్తి నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ షేక్ కరీముల్లా, శ్రీకాళహస్తి పట్టణ యూత్ ప్రెసిడెంట్ పఠాన్ అల్తాఫ్, షేక్ రియాజ్, పటాన్ ఖాదర్ వలీ, వెంకీ, కన్నప్ప,షేక్ బిహారీ, షేక్ నసీర్ భాయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చిట్టి భాయ్, మసీదు కార్యనిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు




**శ్రీకాళహస్తి పెన్ పవర్ ప్రతినిధి, మార్చి 29 :** శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయం నందు స్వర్గీయ నందమూరి రామారావు గారికి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పార్టీ కార్యాలయం నందు జండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే బొజ్జల శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరిగిన వివిధ గ్రామాలు పట్టణాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సందర్భంగా జెండా ఆవిష్కరణలు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాలకు చేయూతని ఇచ్చే దిశగా ఏర్పాటు చేసిన ఈ తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో కూడా తెలుగుదేశం పార్టీ పేద ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు.

# ఎండ వేడిమి పెరుగుతున్న నేపథ్యంలో ఆయా శాఖల పరంగా తగిన చర్యలు తీసుకోవాలి

## ప్రతి గ్రామంలో చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టండి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 29 :** రోజు రోజుకు ఎండ వేడిమి పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఆయా శాఖల పరంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం హీట్ వేవ్ కు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో, ఎంపీడీవోలతో, తహసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజుకి రోజు ఎండ తీవ్రత పెరుగుతోందని, ప్రస్తుతం 40,41 డిగ్రీల నమోదు అయిందన్నారు.. ఈ నేపథ్యంలో వైద్య ఆరోగ్యం, జడ్పీ సీఈవో, డిపిఒ, పిడి డ్వామా, మెప్మా పీడీ, డిఆర్డి ఏపిడి, ఐసిడిఎస్ పిడి, ఆర్డబ్ల్యుఎస్ఎస్ ఈ తదితరులు ఎండ వేడిమి వల్ల ప్రజలకు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి గ్రామంలో చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ,డిపిఓ, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐవి ఫ్లూయిడ్స్, మందులు పిహెచ్సి, సిహెచ్సీ లలో అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అలాగే అంబులెన్స్ సర్వీస్ లను కూడా సిద్ధం గా ఉంచుకోవాలన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో చేయవలసినవి, చేయకూడని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశాలలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ డ్వామా పిడి అని ఆదేశించారు.. స్వయం సహాయక సంఘాల సభ్యులతో చలివేంద్రాలు ఏర్పాటు చేయించడం, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలియజేయడం లాంటి కార్యక్రమాలను చేయించాలని కలెక్టర్ డిఆర్డిఏ పిడి, మెప్మా పిడిని ఆదేశించారు... అదే విధంగా అంగన్వాడి వర్కర్ల ద్వారా పిల్లలు ఎండకు బయటికి వెళ్లకుండా అవగాహన కల్పించాలన్నారు. ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కరపత్రాలు ప్రచురించడం జరిగిందని, వాటి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్లను, ఎంపిడిఓలను ఆదేశించారు. జిల్లాలో ఎండ వేడిమి వల్ల సమస్యలు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డ్వామా పిడి వెంకటరమణయ్య, అదనపు డిఎంహెచ్వో డాక్టర్ భాస్కర్, ఎస్ఈ ఆర్డబ్ల్యూఎస్ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిలో అవకతవకలపై చర్యలు

## అదనపు ప్రోగ్రాం అధికారి, జేఈ నుండి అవకతవకలు సొమ్ము రికవరీ

## నెల్లబెల్లి పంచాయితీ సాంకేతిక సహాయకులు ఇద్దరుపై సస్పెన్ వేటు




**పెళ్లకూరు :పెన్ పవర్ ప్రతినిధి మార్చి 29 :** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని 24 పంచాయతీల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మరియు పంచాయతీరాజ్ 2023,24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీ ప్రజావేదికలో తనిఖీ చేయడం జరిగింది. శనివారం రోజు జరిగిన సామాజిక 16వ విడత సామాజిక తనిఖీ భాగంగా ఓపెన్ ఫామ్ జరిగింది. ఈ ఓపెన్ ఫామ్ లోకి తిరుపతి జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అనేది గ్రామ ప్రజలకు గొప్ప వరమని అయితే ఈ పథకాన్ని స్వార్థ మండల సిబ్బంది, స్వార్థ క్షేత్ర సహాయకులు ఈ పథకాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. పెళ్లకూరు మండలంలో జరిగినంత విధంగా అవినీతి ఏ మండలంలో జరగలేదని విమర్శించారు. కష్టపడి పనిచేసే కూలీలు సొమ్మును కొంతమంది స్వార్థపరులు రక్తం తాగే జలగల్లాగా కూలీలు సొమ్ము దోచుకుంటున్నారని దోచుకున్న సొమ్మును చట్ట ప్రకారం అందరి నుంచి రికవరీ చేస్తామనిచెప్పారు.ఏ ఒక్కరు కూడా ఉపాధి హామీ కూలీలు 10 పైసలు ఇవ్వాల్సిన అవసరం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇకనుండి ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని మీ గ్రామాన్ని మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. జరిగిన సమావేశంలో అదనపు ప్రోగ్రాం అధికారి దయానంద్ కుమార్ ఈ మండలాన్ని నాశనం చేశారని అన్ని రికార్డులు సరైన పద్ధతిలో చూపించక మాస్టర్లు లేవని అధిక మొత్తంలో 1,25,451 రూపాయలు, అదేవిధంగా జేఈ భాస్కర్ అనే ఆయన మండలంలో జరిగిన గోకులాలకు పేమెంట్లు చేయలేదని పథక సంచాలకులు ఆగ్రహం వ్యక్తం చేసి ఆ ఆర్థిక సంవత్సరములో జరిగిన లోటుపాట్లు గాను 20వేల 515 రూపాయలు ఇద్దరి అధికారుల నుండి రికవరీ చేయడం జరిగింది. తిరుపతి ధ్వామా వారు చెయిమని పలుమార్లు చెప్పిన పేమెంట్ చేయకపోవడం చాలా బాధాకరమని తెలియజేశారు. నెల్లబల్లి పంచాయితీలో కొన్ని అవకతవకల కారణంగా సాంకేతిక సహాయకులు అయినామల్లికార్జున్,గోవర్ధన్ ను 15 రోజులు సస్పెండ్ చేశారు. చేసిన పని సరైన రీతిలో చూపిస్తే తిరిగి మళ్లీ విధుల్లోకి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, మండల అధ్యక్షుడు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి ప్రిన్సిల్ల, ఏపీ డి ప్రేమ్ కుమార్, ఎస్ఆర్పి, డిఆర్పీలు, మండల సిబ్బంది, అధికారులు నాయకులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# తెలుగు తేజం... తెలుగుజాతి ముద్దుబిడ్డ స్వర్గీయ ఎన్టీఆర్




## ఘనంగా టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



అన్నమయ్య, కడప జిల్లా పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 29: నందమూరి తారక రామారావు 28-5-1923 సంవత్సరములో కృష్ణ జిల్లా, మచిలీపట్నం నియోజకవర్గం, నిమ్మకూరు లో జన్మించారు. విద్యాభ్యాసం ఆయిపోయిన అనంతరం ఉద్యోగం చేస్తు తరువాత సినిమా లోకి ప్రవేశించి అనేక పాత్రాలలో నటించి, ప్రజల గుండెల్లో స్థిరస్థయిగా నిలిచిపోయాడు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సరైన పరిపాలన అందించలేక, నిరుపేదలు సరైన తిండి , గుడ్డ, వైద్యాము లేక బాధలు పడుతుంటే, ఎన్టీఆర్ ప్రజలు పడే బాధలను చూడలేక ఆవేదన చెందాడు. ఎన్టీఆర్ ప్రజలకు సరైన తిండి, బట్ట, వైద్యం అందించాలి అనే పట్టుదల, సంకల్పంతో 29-03-1982 సంవత్సరములో తెలుగుదేశం పార్టీని ఆవిర్భవించాడు. 1983 సంవత్సరము తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ 23 జిల్లాలో టీడీపీ పార్టీ ఘన విజయం సాధించి విజయ దంఖ మోగించాడు. తెలుగుదేశం పార్టీ పరిపాలన లోకి వచ్చినప్పటి నుండి ఎన్టీఆర్ ముఖ్యమంత్రి గా మొదటి పథకం వృద్ధులకు, వికలాంగులకు, పింఛన్లు మరియు రైతులకు స్వచ్ఛమైన విద్యుత్, అలాగే నిరుపేదలకు రేషన్ బియ్యం రూ. 2 రూపాయలకె అందించాడు. ప్రజలకు రాజకీయం అంటే ఏమిటో నేర్పించి, స్త్రీలు వంటింటి కుందెలు కాకుండా ఎలా జీవించాలో చైతన్య వంతులుగా తీర్చిదిద్దాడు.

ఆయన కు ఆరోగ్యం బాగాలేక 18-01-1996 సంవత్సరములో మరణించాడు. ఆయన మరణించినపటి నుండి ప్రతి సంవత్సరము తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి అభిమానులు, నాయకులు, పూలమాలలు వేసి కేక్ లు కట్ చేసి, నిరుపేదలకు అన్నదానలు చేసి తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులు సంబరాలు చేసుకుంటారు. నేటికీ ఎన్టీఆర్ టీడీపీ పార్టీ ని ఆవిర్భవించి 43 సంవత్సరములు ఆయునందు వలన నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల లు వేసి, కేక్ లు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టం మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం









**కడప పెన్ పవర్ మార్చి 29 :** గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ శ్రీమతి జి. శ్రీదేవి, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, మరియు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారి సూచనల మేరకు ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ఉమెన్ డిగ్రీ కళాశాల నందు అవగాహన కార్యక్రమమును నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కె.ప్రత్యూష కుమారి గారు మాట్లాడుతూ పోక్సో చట్టం అంటే లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, 2012, ఇది పిల్లలపై లైంగిక వేధింపులు, లైంగిక నేరాల నుండి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించబడింది. ఈ చట్టం పిల్లలపై లైంగిక వేధింపులు, లైంగిక నేరాల నుండి రక్షణ కల్పించేందుకు, మరియు బాధితులకు మద్దతు ఇచ్చే వ్యవస్థను, నేరస్థులను పట్టుకోవడానికి మెరుగైన పద్ధతులను నిర్దేశిస్తుంది, 2012లో ఈ చట్టం ఆమోదించబడింది, ఎందుకంటే పిల్లలపై లైంగిక నేరాల సమస్యను సమగ్రంగా పరిష్కరించడానికి ఇది అవసరం అని ప్రభుత్వం భావించింది.

**శిక్షలు :** ఈ చట్టం ప్రకారం, లైంగిక నేరాలకు పాల్పడే వారికి కఠినమైన శిక్షలు, తీవ్రమైన లైంగిక వేధింపుల కేసుల్లో మరణశిక్ష, జరిమానాలు మరియు జైలుశిక్ష విధించవచ్చు. 18 ఏళ్ల లోపు పిల్లలందరికీ రక్షణ కల్పిస్తుంది.

**విభిన్నమైన నేరాల రక్షణ :** లైంగిక వేధింపులు, లైంగిక వేధింపులు మరియు అశ్లీలత వంటి నేరాల నుండి పిల్లలను రక్షించడానికి బలమైన చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను అందించడానికి ఈ చట్టం రూపొందించబడింది.

**న్యాయ ప్రక్రియలో పిల్లల ప్రయోజనాలు :** న్యాయ ప్రక్రియ యొక్క ప్రతి దశలో పిల్లల ప్రయోజనాలను కాపాడేందుకు ఈ చట్టం రూపొందించబడింది.

**వయసు :** 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలతో లైంగిక చర్యలన్నీ లైంగిక నేరంగా పరిగణించబడుతుందని చట్టం భావిస్తుంది.

**పోక్సో ఈ-బాక్స్ :** ఫిర్యాదులను నమోదు చేయడానికి జాతీయ బాలల హక్కుల రక్షణ కమిషన్ యొక్క అధికారిక పోర్టల్‌లో "POSCO e-Box" బటన్ ఉంది సద్వినియోగం చేసుకోగలరు, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలను వివరించారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కె. ప్రత్యూష కుమారి గారు అలాగే ప్రిన్సిపాల్ వి. సలీం బాషా గారు అలాగే ఒకటవ టౌన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాసులు గారు అలాగే అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఉగాది పండుగ సందర్బంగా కొత్త బట్టలు పంపిణీ చేసిన యువనేస్తం అసోసియేషన్





**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ప్రతినిధి, మార్చి 29 :** యువనేస్తం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ లు తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ ,వినోద్ లు మాట్లాడుతూ ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనులు గ్రామాలకు దూరంగా గుడిసెలలో నివసిస్తున్నారని వారు చాలా పేదరికం లో ఉన్నారని తెలిపారు. గిరిజన పిల్లలు బాగా చదువుకుంటేనే ఎస్టీ కాలనీలు అభివృద్ధి చెందుతాయని అందులో భాగంగానే యువనేస్తం ఆధ్వర్యంలో సాయంత్రం పూట ట్యూషన్ లు నిర్వహిస్తున్నామని తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి యువనేస్తం అసోసియేషన్ దాతల సహాయంతో కృషి చేస్తుందని తెలిపారు.గిరిజన పిల్లలకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ మండల కో ఆర్డినేటర్ అరుణ,మరియు వాలంట్రీలు మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# కీచక ఉపాధ్యాయుడు... అన్వర్ భాష..!!



**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 29 :** కడప జిల్లా..బద్వేల్ మున్సిపాలిటీ శివనగర్ లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో 4వ తరగతి చదువుతున్న పాపపై అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ అన్వర్. పాప ఇంట్లో విషయం తెలపడంతో స్కూలు వద్దకు చేరుకుని టీచర్ ని చితకబాదిన పాప తల్లి దండ్రులు బంధువులు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# ఈద్గా ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి



**కడప, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 29 :** కడప నగరం లోని బిల్డప్ సర్కిల్ దగ్గర ఉన్న ఈద్గా మరియు హరిజనవాడ దండు ఈద్గాను సందర్శించిన ప్రభుత్వ విప్ & కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి , టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు & జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి జరిగింది. రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

మైక్ సెట్, శానిటైజేషన్, వాటర్ ఫెసిలిటీ, షామియానా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడటం వంటి ముఖ్య ఏర్పాట్లను మైనార్టీ పెద్దలతో చర్చించి అధికారులకు ఆదేశం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రాకేష్ గారు, మురదియా అఖిమాల్ పీర,జిలాని భాష, ప్రముఖ సేవాకర్త , స్నేహశీలి,కడప జిల్లా టౌన్ ఉపాధ్యక్షులుమన్సూర్, ఖాజాపీర్, జావీద్, శివ రెడ్డి, బాల కృష్ణారెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


# ఈ -శ్రమ్ ఎక్స్ గ్రేషియా క్లైములు ఈ నెల 31 వరకు గడువు

## సహాయ కార్మిక కమిషనర్ బషీరున్నిసా బేగం

**నంద్యాల, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 29 :** కేంద్ర ఉపాధి కార్మిక శాఖ ఆదేశాల మేరకు అసంఘటిత రంగ కార్మికులు జాతీయ డేటా బేస్ ఈ -శ్రమ్ పోర్టల్ లోని ఎక్స్ గ్రేషియా క్లైములు ఈనెల 31 వరకు గడువు పొడిగించడం జరిగిందని సహాయ కార్మిక కమిషనర్ బషీరున్నిసా బేగం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన, అంగవైకల్యం సంభవించిన ఈ -శ్రమ్ కార్డు గల అసంఘటిత రంగ కార్మికుల నామినీదారులు ఆర్థిక సహాయం కొరకు ఈనెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## డాక్టర్ వి.శైలజకు ఔట్ స్టాండింగ్ ఎడ్యుకేటర్, సైంటిస్ట్ అవార్డు

**కావలి పెన్ పవర్-మార్చి 29 :** కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్, లో జంతుశాస్త్ర సహ ఆచార్యులు డాక్టర్ వి. శైలజ కు ఔట్ స్టాండింగ్ ఎడ్యుకేటర్ సైంటిస్ట్ అవార్డు పొందారు. ఈ అవార్డు ను తమిళనాడు, కోయంబత్తూరు లో నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎంటర్ ప్రేనియర్ షిప్ డెవలప్మెంట్ వారు ప్రదానం చేశారు. శనివారం పిజి కేంద్రం లో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వీరారెడ్డి డాక్టర్ శైలజ కు ఈ అవార్డు ను అందజేశారు. ఈమె జంతు శాస్త్రము నందు 15 పుస్తకాలు రచించారు.70 పరిశోధనా పత్రాలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ నందు ప్రచురించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ శైలజ ను అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



సౌదీ అరేబియాలో కనిపించిన నెలవంక రేపు సౌదీ అరేబియాలో రంజాన్ పర్వదినం పండుగ